## అధ్యాయము 28

# యాజక వస్త్రముల కొరకు హెచ్చరికలు

ప్రత్యక్ష గుడారము యొక్క ఉపకరణములను గూర్చి, గుడారము గూర్చి మరియు ఆవరణమునకు సంబంధించిన హెచ్చరికలను ఇశ్రాయేలీయులకు ఇచ్చిన పిమ్మట (25:8-27:21), ప్రత్యక్షగుడారములో పనిచేయు యాజకులందరిని గూర్చి హెచ్చరికలను దేవుడు ఇచ్చాడు (28:1-29:46). యాజకులకు ప్రత్యక్ష గుడారముతో నున్న సన్నిహిత సంబంధము, వారి చేయవలసిన సేవలను గూర్చి సుదీర్ఘంగా వాక్యభాగంలో ఇచ్చుటలో లేదా నివాసము యొక్క నిర్మాణమును నిర్మించదానికి అంకితం చేయబడింది (అధ్యా. 25-31). యాజకుల వస్త్రాలు ఏ విధంగా చేయాలో అధ్యాయము 28లో చెప్పబడింది, మరియు వారు పిలువబడిన సేవకు యాజకులు ఎలా ప్రతిష్ఠింపబడాలో అధ్యాయము 29లో చెప్పబడింది.

28వ అధ్యాయములో, యాజకులుగా ఎవరుండాలో దేవుడు ప్రత్యేకించి చెప్పాడు, వారెవరనగా అహరోను మరియు అతని కుమారులు, తరువాత వారు తమ పనినిచేయుటకు ప్రత్యేక వస్త్రాలను వారి కొరకు చేయాలని దేవుడు ఆదేశించాడు (28:1-5). దీని తరువాత, ఆయన ప్రతి వస్త్రాలకు ప్రత్యేక సూచనలను ఇచ్చాడు. ప్రధాన యజకుడైన అహరోను వేసుకొను వస్త్రము మొదలుకొని: నీల ధూమ్ర రక్తవర్ణముగల ఏఫోదు (28:6-14); ఊరీము తుమ్మీము కలిగిన న్యాయవిధాన పతకమను (రొమ్ముమీద పెట్టుకోవలసిన పతకము) (28:15-30); నిలువుటంగీ (28:31-35); మరియు మేలిమి బంగారు రేకు, చొక్కాయి, పాగా, మరియు దట్టీ (28:36-39). యాజకులందరికీ సాధారణమైన వస్త్రములను గూర్చి అనగా - చొక్కాయిలు, దట్టీలు, కుళ్లాయిలను, నారలాగులు చేయవలెను, ఈ హెచ్చరికలతో అధ్యాయం ముగుస్తుంది (28:4-43).

### యాజకులు గుర్తించబడ్డారు (28:1-5)

**1మరియు నాకు యాకత్వము చేయుటకై నీ సహోదరుడైన అహరోనును అతని కుమారులను, అనగా అహరోనును, అహరోను కుమారులైన నాదాబును, అబీహును, ఎలియాజరును ఈతామారును ఇశ్రాయేలీయులలో నుండి నీయొద్దకు పిలిపింపుము.**

[2]అతనికి అలంకారమును ఘనతయు కలుగునట్లు నీ సహోదరుడైన అహరోనుకు ప్రతిష్ఠిత వస్త్రములను కుట్టవలెను. [3]అహరోను నాకు యాజకుడగునట్లు నీవు అతనిని ప్రతిష్ఠించుదువు. అతని వస్త్రములను కుట్టుటకై నేను జ్ఞానాత్మతో నింపిన వివేక హృదయులందరికి ఆజ్ఞ ఇమ్ము. [4]పతకము ఏఫోదు నిలువుటంగీ విచిత్రమైన చొక్కాయి పాగా దట్టియు వారు కుట్టవలసిన వస్త్రములు. అతడు నాకు యాజకుడై యుండునట్లు వారు నీ సహోదరుడైన అహరోనుకు అతని కుమారులకును ప్రతిష్ఠిత వస్త్రములను కుట్టింపవలెను. [5]వారు బంగారును నీల ధూమ్ర రక్తవర్ణముగల నూలును సన్న నారను తీసికొను.**

**వచనము 1. యాజకత్వము** చేయుటకు ఎవరు అవసరమో చెప్పడం మొదలుపెట్టాడు దేవుడు - వారెవరనగా, **అహరోను** మరియు **అతని కుమారులు**. యాజకత్వము ప్రతిష్ఠించబడక మునుపు, ఇతరులు యాజకత్వమును చేసేవారు. పితరుల కాలంలో, కుటుంబ యజమానులు బలులు అర్పించుటకు బాధ్యత వహించేవారు. ఉదాహరణకు, అబ్రాహాము బలిపీఠములు కట్టి బలులను అర్పించాడు (ఆది. 12:8; 13:18; 22:9, 13), మరియు యోబు కూడా బలులు అర్పించాడు (యోబు 1:5). నిర్గమకాండం మొదట్లో, యౌవనస్థులు యాజకత్వపు పనిని చేసేవారు (24:5). జంతువులను వధించుటకు, వాటి మృత దేహములను తీసివేయు భౌతికమైన పనికోరకు యవ్వనస్థులు తగినవారు.

ఈ సమయంలో, యాజకులుగా ఉండుటకు ఒక కుటుంబం ఎన్నుకోబడింది: అహరోను కుటుంబం. అహరోనును ఎందుకు ఎన్నుకున్నారో వాక్యభాగంలో కారణం ఏమీ ఇవ్వబడలేదు. స్పష్టంగా, దేవుడు అతనిలో మరియు అతని సంతతిలో యాజకునికి అవసరమైన లక్షణాలను చూసాడు. తరువాత, లేవీ వంశీయులు దేవునిపై తమకున్న పూర్తి భక్తి (32:26-28) ద్వారా తమను తాము వేరుపరచుకొని యాజకులకు సహాయకులుగా యాజకత్వపు వంశంగా ఉన్నారు.

అహరోను నలుగురు కుమారులు రెండు జతలుగా ఉన్నారు: **నాదాబును, అబీహును, ఎలియాజరును ఈతామారును.** మొదట జంట "నాదాబును అబీహును" చంపబడ్డారు ఎందుకంటే వారు బలిపీపఠంపై "వేరొక అగ్నిని" (యెహోవా ఆజ్ఞాపించనిది) అర్పించారు (లేవీయ. 10:1, 2). ఈ సంఘటన వారు యాజకులుగా ప్రతిష్ఠించబడిన చాలాకాలం తరువాత జరిగినది కాదు. రెండవ జంట, "ఎలియాజరును ఈతామారును." వారి భక్తిగల ప్రవర్తనను బట్టి జ్ఞాపకముంచుకొనబడ్డారు. ప్రత్యక్ష గుడారము నిర్మించుటలో ఈతామారును గూర్చి కూడా చెప్పబడింది (38:21), మరియు అహరోను తరువత ఎలియాజరు ప్రధాన యాజకుడాయెను (సంఖ్యా. 20:24-28). తరువాత ఇశ్రాయేలు చరిత్రలో ఈ కుటుంబముల యొక్క ప్రాధాన్యతను గుర్తు చేసుకొని, R. Alan Cole ఇలా వ్రాసాడు, "యెరూషలేములో సాదోకు యాజకులు వారి వంశావళిని [*ఎలియాజరు*]తో కలుపుతారు (1 దిన. 6:3-8), కాని ఏలీ కుటుంబం, దావీదు యాజకుడైన అబియాతారుతో సహా, వారి వంశావళిని *ఈతామారుతో* కలుపుతారు (1 దిన. 24:3)."[1]

లేవీ వంశం యాజకత్వపు వంశమైనప్పటికీ, లేవీయులందరూ యాజకులుగా

ఉండుటకు అర్హత లేనివారు. లేవీ వంశీయుడైన, అహరోను సంతతివారు మాత్రమే, యాజకులవ్వగలరు; మరియు ప్రధాన యాజకుడు వారిలోనుండి ఎన్నుకోబడతాడు. యాజకులకు లేవీయులు సహాయకులుగా ఉండి ఇతర బాధ్యతలు కూడా జరిగించేవారు. అందుచేత, యాజకులందరూ లేవీయులే (వారు లేవీ వంశస్థులు), కానీ లేవీయులందరూ యాజకులు కారు (అహరోను సంతతివారు మాత్రమే యాజకులుగా ఉండగలరు).

**వచనములు 2-5.** యాజకత్వమును చేయుచుండగా యాజకులు ధరించవలసిన ప్రత్యేక వస్త్రములను తయారుచేయుమని దేవుడు ఆజ్ఞాపించాడు. **అలంకారమును ఘనతయు** కలుగుటకు చేయబడిన **ప్రతిష్ఠిత వస్త్రములను** ధరించి ప్రధాన యజకుడైన **అహరోను** దేవునిని సేవించాలి. అహరోను పాత్ర ప్రత్యేకంగా ఉండాలి, ఇతర యాజకులలో ప్రత్యేకించబడాలి, మరియు అతని వస్త్రములు ఈ వ్యత్యాసాన్ని ప్రతిబింబిస్తాయి. వస్త్రములులే, **పతకము ఏఫోదు నిలువుటంగీ విచిత్రమైన చొక్కాయి పాగా దట్టియు** 28:6-43లో మరింతగా వివరించబడ్డాయి.

యాజకుల వస్త్రములను గూర్చి వివరించు అధ్యాయము 39లో, ప్రధాన యాజకుడైన అహరోనుకు మరియు ఇతర యాజకులైన అహరోను కుమారులకు మధ్య వ్యత్యాసం కనిపిస్తుంది. అధ్యాయం ఈ విధంగా మొదలౌతుంది, "పరిశుద్ధస్థలములో అహరోను చేయు సేవనిమిత్తము నీల ధూమ్ర రక్తవర్ణములుగల సేవావస్త్రములను అనగా ప్రతిష్ఠిత వస్త్రములను కుట్టిరి" (39:1). "పరిశుద్ధ స్థలములో సేవచేయుట" కొరకైన యాజకుల వస్త్రములకు అహరోను మరియు అతని తరువాత వారు వేసుకొను "ప్రతిష్ఠిత వస్త్రములకు" మధ్య వ్యత్యాసం ఉంది. "అతనికి అలంకారమును ఘనతయు కలుగునట్లు నీ సహోదరుడైన అహరోనుకు ప్రతిష్ఠిత వస్త్రములను కుట్టవలెను" అని దేవుడు మోషేకు ఆజ్ఞాపించెను (28:2). కేవలం ప్రధాన యాజకుడైన అహరోను వస్త్రములు మాత్రమే "ప్రతిష్ఠితమైనవిగా" చెప్పబడ్డాయి.

ప్రధాన యాజకుల వస్త్రాలు వివరంగా వర్ణించబడ్డాయి, అయితే యితర యాజకుల వస్త్రాలను గూర్చి కొన్ని వివరాలు మాత్రమే వర్ణించటం ద్వారా ఈ వ్యత్యాసం నొక్కిచెప్పబడింది. సేవ నిమిత్తము ప్రధాన యాజకుడు ధరించు వస్త్రాలు విస్తృతంగా రూపకల్పన చేయబడి, ఆకర్షించు విధంగా మరియు చిహ్నాత్మకంగా ఉన్నాయి. ఇతర యాజకులు ధరించు వస్త్రములు మాత్రం చాలా సాదాగా ఉన్నాయి. వారికి కావలసినది ఏంటంటే, చొక్కాయి, దట్టీ, నారలాగులు మరియు పాగా. ఒక పాగా తప్ప ప్రధాన యాజకుడు అదే వస్త్రాలను (ఇతర యాజకులు ధరించు) ధరించుకొనేవాడు. కానీ, అదనంగా, ఏఫోదు, పతకము, నిలువుటంగీ, మరియు పాగాపై బంగారు రేకు ఇవన్నీ అతని అధికారమును సూచిస్తాయి.

ప్రధాన యాజకుని వస్త్రాలకు మరియు ఇతర యాజకుల వస్త్రాలకు మధ్య వ్యత్యాసం వారు చేయు సేవలలో వ్యత్యాసమును ఒత్తి చెప్తుంది. యాజకుల పని ముఖ్యంగా ఉండగా, ప్రధాన యాజకుని పాత్ర మరింత ముఖ్యంగా ఉంది.

## ఏఫోదు మరియు లేతపచ్చ రత్నములుగల రాళ్లు (28:6-14)

**[6]బంగారుతోను నీల ధూమ్ర రక్తవర్ణముగల ఏఫోదును పేనిన సన్న నారతోను చిత్రకారునిపనిగా చేయవలెను. [7]రెండు అంచులయందు కూర్చబడు రెండు భుజఖండములు దానికుండవలెను; అట్లు అది సమకూర్చబడియుండును. [8]మరియు ఏఫోదు మీదనుండు విచిత్రమైన దట్టి దాని పనిరీతిగా ఏకాండమైనదై బంగారుతోను నీలధూమ్ర రక్తవర్ణముగల నూలుతోను పేనిన సన్ననారతోను కుట్టవలెను. [9]మరియు నీవు రెండు లేత పచ్చలను తీసికొని వాటిమీద ఇశ్రాయేలీయుల పేరులను, అనగా వారి జనన క్రమము చొప్పున [10]ఒక రత్నముమీద వారి పేళ్లలో ఆరును, రెండవ రత్నముమీద తక్కిన ఆరుగురి పేళ్లను చెక్కింపవలెను [11]ముద్రమీద చెక్కబడిన వాటివలె చెక్కెడివాని పనిగా ఆ రెండు రత్నములమీద ఇశ్రాయేలీయుల పేళ్లను చెక్కి బంగారు జవలలో వాటిని పొదగవలెను. [12]అప్పుడు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థమైన రత్నములనుగా ఆ రెండు రత్నములను ఏఫోదు భుజములమీద ఉంచవలెను అట్లు జ్ఞాపకముకొరకు అహరోను తన రెండు భుజములమీద యెహోవా సన్నిధిని వారి పేరులను భరించును. [13]మరియు బంగారు జవలను మేలిమి బంగారుతోను రెండు గొలుసులను చేయవలెను, [14]సూత్రములవలె అల్లికపనిగా వాటిని చేసిన అల్లిన గొలుసులను ఆ జవలకు తగిలింపవలెను.**

**వచనము 6.** మొదట వర్ణించబడిన వస్త్రము **ఏఫోదు.** ఆంగ్ల పదమైన "ephod" అనునది హెబ్రీ పదమైన (אֵפוֹד, *'epod*) యొక్క భాషాంతరము. ఏఫోదు అనునది ఒక విధమైన చొక్కాయి, ఉప వస్త్రము (apron) వలె లేదా రంగురంగుల ధోవతిని (kilt) పోలిన వస్త్రము.[2] ఇది ప్రధాన యాజకుని కార్యాలయపు లక్షణాలలో ప్రాథమిక వస్త్ర లక్షణముగా ఉంది. ఇది నిలువుటంగీపై ధరించేది మరియు పతకము దీనికి అంటించి ఉంటుంది. పాత నిబంధన గ్రంథంలో "ఏఫోదు" అను పదము వివిధ రకాలుగా ఉపయోగించబడేది. ఇది విగ్రహమును సూచిస్తుంది (న్యాయాధి. 8:27; 18:14, 17, 18, 20). యాజకుడు రోజువారీ ధరించు సన్నని నార వస్త్రమును సూచిస్తుంది (1 సమూ. 2:18; 14:3; 22:18). ప్రధాన యాజకుని యొక్క ఏఫోదు చేయుటకు ఉపయోగించు పదార్థమే ప్రత్యక్షపు గుడారము యొక్క తెరకు ఉపయోగించబడింది, "అలంకారమును" "ఘనతయు" కలుగునట్లు బంగారు నూలుతో కుట్టవలెను (28:2).

ఏఫోదును చేయడానికి ఇశ్రాయేలీయులు ఈ హెచ్చరికలను ఏ విధంగా అనుసరించాలో నిర్గమకాండము 39:2-7లో మరింత వివరించబడింది. ఉదాహరణకు, 28:6 ఈ విధంగా చెప్తుంది **బంగారుతోను నీల ధూమ్ర రక్తవర్ణములు గల ఏఫోదును పేనిన సన్ననారతో చేయవలెను.** ఒక విలువైన బంగారు లోహమును, వస్త్రము తయారుచేయుటకు లేదా ఏదైనా బట్టను ఎలా తయారు చెయ్యొచ్చు? నిర్గమకాండము 39:3 వివరిస్తుంది: ". . . నేయుటకు బంగారును రేకులుగా కొట్టి అది తీగెలుగా కత్తిరించిరి."

**వచనములు 7-11.** ఏఫోదుకు ముందు మరియు వెనుక రెండు **భుజఖండములతో**

దానిని జతపరచవలెను. ఈ భుజఖండముల మీద **బంగారు జవలలో పొదగబడిన రెండు రత్నములను ఉంచవలెను.** "రత్నము"కి (שֹׁהַם, *shoham*) ఉపయోగించబడిన పదము నేడు విలువైనదిగా లేదా తెలివైనదిగా" లేని రత్నమువలె కాక "అగ్ని మెరుపు వలె ప్రకాశించు" ఒక విలువైన రాయిని సూచిస్తుంది.[3] **ఇశ్రాయేలీయుల పేర్లను వారి జనన క్రమము చొప్పున** ఒకొక్క రాయిపై **చెక్కవలెను.** "ఇశ్రాయేలీయులు" మరొక చోట "పన్నెండు గోత్రాలుగా" (24:4; 28:21; 39:14) సూచించబడింది.

**వచములు 12-14.** ఈ లేత పచ్చ రత్నములపై ఇశ్రాయేలీయుల పేర్లు చెక్కబడి జ్ఞాపకార్థంగా ఉండాలి. ఈ రత్నములు ఇశ్రాయేలీయులందర్నీ సూచిస్తాయి; దేవుని నుండి క్షమాపణను మరియు దీవెనలను కోరుతుండగా భుజములమీద జ్ఞాపకముకొరకు అహరోను తన రెండు భుజములమీద యెహోవా సన్నిధిని వారి పేరులను భరించును.

## పతకము మరియు ఊరీము మరియు తుమ్మీము (28:15-30)

**15మరియు చిత్రకారుని పనిగా న్యాయవిధాన పతకము చేయవలెను.
ఏఫోదుపనివలె దాని చేయవలెను; బంగారుతోను, నీల ధూమ్ర రక్తవర్ణముగల
నూలుతోను పేనిన సన్ననారతోను దానిచేయవలెను. 16అది మడవబడి చచ్చౌకముగా
నుండవలెను; అది జేనెడు పొడుగు జేనెడు వెడల్పుగలదై యుండవలెను. 17దానిలో
నాలుగు పంక్తుల రత్నములుండునట్లు రత్నముల జవలను చేయవలెను. మాణిక్య
గోమేధిక మరకతములుగల పంక్తి మొదటిది; 18పద్మరాగ నీల సూర్యకాంతముగల పంక్తి
రెండవది; 19గారుత్మతము యష్మురాయి ఇంద్రనీలములుగల పంక్తి మూడవది;
20రక్తవర్ణపురాయి సులిమానిరాయి సూర్యకాంతములుగల పంక్తి నాలుగవది. వాటిని
బంగారు జవలలో పొదగవలెను. 21ఆ రత్నములు ఇశ్రాయేలీయుల పేరులుగలవై వారి
పేరులచొప్పున పన్నెండుండవలెను. ముద్రమీద చెక్కినవాటివలె వారిలో ప్రతివాని పేరు
చొప్పున పన్నెండు గోత్రముల పేరులు ఉండవలెను. 22మరియు ఆ పతకము అల్లిక
పనిగా పేనిన గొలుసులను మేలిమి బంగారుతోను చేయవలెను. 23పతకమునకు రెండు
బంగారు ఉంగరములు చేసి 24ఆ రెండు ఉంగరములను పతకపు రెండు కొసలయందు
తగిలించి, పతకపు కొసలనున్న రెండు ఉంగరములలో అల్లబడిన ఆ రెండు బంగారు
గొలుసులను తగిలింపవలెను. 25అల్లిన ఆ రెండు గొలుసుల కొసలను రెండు రెండు
జవలను తగిలించి ఏఫోదు నెదుట దాని భుజములమీద కట్టవలెను. 26మరియు నీవు
బంగారుతో రెండు ఉంగరములను చేసి ఏఫోదు నెదుటనున్న పతకములోపలి అంచున
దాని రెండు కొసలను వాటిని తగిలింపవలెను. 27మరియు నీవు రెండు బంగారు
ఉంగరములుచేసి ఏఫోదు విచిత్రమైన దట్టిపైగా దాని కూర్పునొద్ద, దాని యెదుటి ప్రక్కకు
దిగువను, ఏఫోదు రెండు భుజభాగములను వాటిని తగిలింపవలెను. 28అప్పుడు
పతకము ఏఫోదు విచిత్రమైన దట్టికిపైగా నుండునట్లును అది ఏఫోదునుండి వదలక
యుండునట్లును వారు దాని ఉంగరములకు నీలి సూత్రముతో పతకము కట్టవలెను.
29అట్లు అహరోను పరిశుద్ధస్థలములోనికి వెళ్లునప్పుడు అతడు తన రొమ్ముమీద**

న్యాయవిధాన పతకములోని జ్ఞాపకార్థముగా భరింపవలెను. [30]మరియు నీవు న్యాయవిధాన పతకములో ఊరీము తుమ్మీము అనువాటిని ఉంచవలెను; అహరోను యెహోవా సన్నిధికి వెళ్లునప్పుడు అవి అతని రొమ్మున ఉండునట్లు అహరోను యెహోవా సన్నిధిని తన రొమ్మున ఇశ్రాయేలీయుల న్యాయవిధానమును నిత్యము భరించును.**

**వచనములు 15, 16.** ప్రధాన యాజకుని **ఏఫోదు** యొక్క అత్యుత్తమ లక్షణం ఏంటంటే **పతకము.** యాజకుడు ధరించిన వాటన్నిటిలో దీనికి ఎక్కువ స్థానం ఇవ్వబడింది. ఇది ఏఫోదు **పని** వలె తయారుచేయబడాలి మరియు **అది జేనెడు పొడుగు జేనెడు వెడల్పుగలదై** తొమ్మిది అంగుళాలు **చచ్చౌకముగా** ఉండవలెను. ఒక "జేనెడు" అంటే అర మూర ఉంటుంది (యెహె. 43:13, 17), లేదా తొమ్మిది అంగుళాలు ఉంటుంది.[4] పతకము **మడవబడి**, ఊరీమును తుమ్మీమును (28:30) పట్టుకోడానికి వీలగునట్లు ఒక ఒంపును ఇస్తుంది. పతకము ఊరీము తుమ్మీముకు ఒక విధమైన పైకప్పును ఇస్తుంది, కానీ ఈ అభిప్రాయం వివాదాస్పదమైనది.[5]

**వచనములు 17-20.** పతకముపై **నాలుగు పంక్తులుగా** పన్నెండు రత్నములుండెను: (1) **మాణిక్య గోమేధిక మరకతములు**; (2) **పద్మరాగ నీల సూర్యకాంతములు**; (3) **గారుత్మతము యష్మురాయి ఇంద్రనీలములు**; మరియు (4) **రక్తవర్ణపురాయి సులిమానిరాయి సూర్యకాంతములు** (39:10-14 చూడండి). ఈ పన్నెండు రాళ్లలో వ్యాఖ్యానకర్తలు చిహ్నాత్మకముగా ఉండు ప్రాముఖ్యతను గుర్తించడానికి ప్రయత్నించారు. అయితే, రాళ్లను గుర్తించుటలోగల కష్టమును మరియు వాక్యభాగం ద్వారా ఇవ్వబడిన కొద్ది సమాచారం బట్టి ఖచ్చితంగా చెప్పలేకపోయారు. వాస్తవానికి, John I. Durham ఇలా చెప్పాడు, "వాటికి ఉపయోగించబడిన పదాలను ఖచ్చితంగా అనువదించలేము గనుక ఉపయోగించబడిన వివిధ రకాలైన రత్నములను కేవలం ఊహించగలము."[6] హెబ్రీ పదాలతో సూచించబడిన రత్నాలను గుర్తించుటలోగల సమస్య వివిధ భాషాంతరములతో పోల్చినప్పుడు స్పష్టమౌతుంది. పాఠకులు ప్రకటన గ్రంథం 21:19, 20లో ఇవ్వబడిన నూతన యెరూషలేమను పట్టణపు పునాదికి ఉపయోగించబడిన పన్నెండు రత్నములతో ఈ పన్నెండు రత్నములను పోల్చుతున్నారు. అయితే, బైబిల్ యొక్క ఆంగ్ల అనువాదాలలో, జాబితలు పూర్తిగా ఏకీభవించవు. యేడు రత్నములు ఒకే విధంగా ఉన్నాయి, కానీ ఐదు మాత్రం వేరుగా ఉన్నాయి.

**వచనము 21.** ఈ రత్నములపై, **ఇశ్రాయేలీయుల పేర్లను** అనగా **పన్నెండు గోత్రాల పేర్లను** చెక్కాలి. ఆదికాండము 49:28లో యాకోబు యొక్క పన్నెండుమంది సంతానం "పన్నెండు గోత్రాలుగా" చెప్పబడింది. ఈ పురుషుల యొక్క సంతానం, ఐగుప్తు బానిసత్వంలో ఉండి మరియు సీనాయికి వెళ్లారు, వీరు "గోత్రాలుగా" సంబోధించబడ్డారు (24:4; 28:21; 39:14). వారు సీనాయి అరణ్యములో లెక్కింపబడ్డారు (సంఖ్యా. 1) ప్రత్యక్ష గుడారము చుట్టుప్రక్కల మకాము వేయుటకు హెచ్చరికలు పొందారు (సంఖ్యా. 2), "పన్నెండు గోత్రాలు" ఎవరనగా ఎఫ్రాయీము మరియు మనష్షె (వారి తండ్రియైన యోసేపు స్థానంలో) మరియు లేవీ గోత్రం మినహాయించబడింది (యాజక గోత్రము).

**వచనములు 22-28. బంగారపు ఉంగరాలు** మరియు **సూత్రమును** చేయవలెను.

అవి **పతకమును ఏఫోదుకు కట్టవలెను**, తద్వారా **పతకము** (ఏఫోదును) **వదలక యుండును.** ఇక్కడ ఇవ్వబడిన హెచ్చరికలు వివరంగా మరియు పూర్తిగా ఉన్నాయి; నేడు పతకము మరలా చేయాలంటే వాటిని ఉపయోగించడం కష్టం. అయితే, ప్రధాన యాజకుల వస్త్రాలను గురించి మొదటి పాఠకులకు బాగా తెలిసు కాబట్టి వారికి ఈ హెచ్చరికలు మంచి ఉపయోగకరంగా ఉన్నాయి. "ఒక పదం మరలా మరలా చెప్పబడుట వలన [పునరావృతం] మరియు సంక్షిప్తముగా ఉండుటవలన వివరించబడిన వివరణ గూర్చి తెలిసిన ప్రజలకు మాత్రమే ఈ హెచ్చరికలు ఇవ్వబడినవని" Durham వివరించాడు.[7]

**వచనము 29.** రొమ్ము మీద ఉన్న **న్యాయవిధాన పతకము -** వివరణకు మొదట మరియు చివర కూడా ఇవ్వబడిన మాట (28:15, 29). "తీర్పు" (מִשְׁפָּט, *mishpat*) అనే హెబ్రీ పదమునకు "నిర్ణయాలు తీసుకోవడం"[8] అని అర్థం, మరియు ఊరీము తుమ్మీము ఉన్న స్థలములో దేవుని చిత్తమును తెలుసుకొనుటకు రొమ్ము మీద ఉన్న న్యాయ విధాన పతకము యొక్క పాత్రను సూచించవచ్చు.

పతకము మరొక పాత్రను కూడా పోషించేది: ఇశ్రాయేలీయుల పేర్లు దానిపై చెక్కబడినవి గనుక, ప్రధాన యాజకుడు **పరిశుద్ధస్థలములోనికి వెళ్లునప్పుడు అతడు తన రొమ్ముమీద న్యాయవిధాన పతకములోని** ఇశ్రాయేలీయుల పేళ్లను **జ్ఞాపకార్థముగా భరింపవలెను.** మరో మాటలలో, ప్రధాన యాజకుడు పరిశుద్ధ స్థలములోకి ప్రవేశించు ప్రతిసారి, ఇశ్రాయేలీయులందరినీ ఆయన దేవుని యెదుటికి తెచ్చి, ఆయన ప్రజలను దీవెనలతో జ్ఞాపకం ఉంచుకోమని వేడుకొనేవాడు. "YHWH యెదుట గోత్రాల పేర్లను కలిగి" ఉండడం అంటే "వారి దోషమును భరించడం [మోయడం]" లేదా "ప్రార్థనలో వారికొరకు వేడుకోవడం."[9]

**వచనము 30. న్యాయవిధాన పతాకములో ఊరీమును** (אוּרִים, *'urim*) మరియు **తుమ్మీమును** (תֻּמִּים, *thummim*) **ఉంచాలి** (లేవీ. 8:8). ఈ రెండు భాషాంతరీకరణ పదాలకు సంబంధించి, R. Alan Cole ఈ విధంగా చెప్పాడు,

> ఆ పేళ్లకు అర్థం "దీపాలు" మరియు "పరిపూర్ణతలు," అక్షరార్థంగా తీసుకుంటే, దేవుని చిత్తమును తెలియజేయు ఇవి దేవుని స్వభావాన్ని సూచిస్తున్నాయి. కానీ అవి "ఆల్ఫా మరియు ఒమేగా," మొదటివాడు మరియు కడపటివాడన్న భావముతో వాడవచ్చు ఉపయోగపడతాయి (ప్రకటన 1:8) ఎందుచేతనంటే ఆ పదాలు హెబ్రీ వర్ణమాలలో మొదటి అక్షరముతో మరియు చివరి అక్షరముతో మొదలౌతాయి గనుక [א, *aleph*; ת, *tav*].[10]

వాటిని "తీర్పుతో" లేదా "నిర్ణయము తీసుకొనుటతో" సమానం చేయుట ద్వారా ఊరీముకు మరియు తుమ్మీముకు "దేవవాక్కుగా" ఉండే ఉద్దేశం ఉంది అని లేఖనం సూచిస్తుంది: ప్రశ్నలకు దేవుని సమాధానము (సంఖ్యా. 27:21; 1 సమూ. 28:6) లేదా దేవుని బయలుపాటుతో మరొక విధమైన సంబంధమును ఇది సూచిస్తుంది. అవి "సంక్షోభ సమయంలో దేవుని చిత్తమును నిర్ణయించుటకు" ఉపయోగపడతాయని Walter C. Kaiser, Jr., వ్రాసాడు.[11] అంతేగాక, వాటిని స్వాధీనంలో కలిగియుండుట ఒక

వ్యక్తి నిజంగా యాజకుడనే దానికి సంకేతము (ద్వితీ. 33:8; ఎజ్రా. 2:63; నెహెమ్యా. 7:65).

ఈ వాస్తవాలకు మించి, ఊరీము తుమ్మీము ఆసలు ఏమిటి మరియు వాటిని ఎలా ఉపయోగించాలన్న విషయంపై ఖచ్చితంగా అనిశ్చిత ఉంది. చాలామంది బైబిల్ విద్యార్థులు బైబిల్ కాలాల్లో చిట్లు తీయువంటి రెండు రాళ్ళు లేక ఒక జంట పాచికలు వంటివని భావించారు (1 సమూ. 14:41, 42; సామెతలు 16:33; మార్కు 15:24; అపొ. 1:26). వాటిని ఉంచబడిన సంచిలో నుండి వాటిని బయట పడవేసినప్పుడు, అవి అవునని, కాదని, లేక ఒక తటస్థ జవాబును ఇచ్చేవి. ఈ సందర్భంలో ఊరీమును మరియు తుమ్మీమును చేయుటకు ఇశ్రాయేలీయులకు సూచనలు *ఇవ్వబడలేదు.* అవి అప్పటికే మనుగడలో ఉన్నాయి మరియు ఉపయోగించబడుతున్నాయని ఈ వాస్తవం ద్వారా తెలుస్తుంది.[12]

## నిలువుటంగీ (28:31-35)

**31మరియు ఏఫోదు నిలువుటంగీని కేవలము నీలి దారముతో కుట్టవలెను. 32దానినడుమ తల దూరుటకు రంధ్రము ఉండవలెను. అది చినగకుండునట్లు కంఠ కవచ రంధ్రమువలె దాని రంధ్రముచుట్టు నేతపనియైన గోటు ఉండవలెను. 33దాని అంచున దాని అంచులచుట్టు నీల ధూమ్ర రక్తవర్ణములుగల దానిమ్మపండ్లను వాటి నడుమను బంగారు గంటలను నిలువు టంగీ చుట్టు తగిలింపవలెను. 34ఒక్కొక్క బంగారు గంటయు దానిమ్మపండును ఆ నిలువు టంగీ క్రింది అంచున చుట్టు ఉండవలెను. 35సేవచేయునప్పుడు అహరోను దాని ధరించుకొనవలెను. అతడు యెహోవా సన్నిధిని పరిశుద్ధస్థలములోనికి ప్రవేశించునప్పుడు అతడు చావకయుండునట్లు దాని ధ్వని వినబడవలెను.**

**వచనములు 31, 32.** ప్రధాన యాజకుడు **ఏఫోదు** క్రింద ధరించుటకు **నిలువుటంగీ** నీలముతో చేయబడాలి. అది కుట్టులేక పైనుండి ఒకే గుడ్డతో నేయబడియున్నది, మరియు యాజకునితల దూరుటకు **దాని నడుమ రంధ్రము ఉండవలెను**. భుజాల (చేతులు) కొరకు ఏ రంధ్రమును గూర్చియు చెప్పబడలేదు, కానీ ఆ వస్త్రానికి చేతులు మరియు భుజాలు పెట్టేలా రంధ్రములు ఉన్నాయని ఊహించవచ్చును.[13] యోహాను 19:23లో ఇలా చెప్పబడింది, యేసు యొక్క అంగీ కుట్టులేక యున్నది అనగా "క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వము స్థితినిను [స్థానము]" గూర్చి పరోక్షంగా చెప్తుంది.[14]

**వచనములు 33-35.** దాని **అంచున దానిమ్మపండ్లను** మరియు **గంటలను** తగిలింపవలెను. "దానిమ్మపండు," అనునది ఒక చిన్న చెట్టు యొక్క ఫలము, నారింజ పండంత పరిమాణంలో ఉంటుంది మరియు తాజా రసాలను ఉత్పత్తి చేస్తుంది. పాత నిబంధన గ్రంథంలో దానిమ్మపండ్లకు వివిధ చిహ్నాత్మక అర్థాలు ఉన్నాయి.[15] దానిమ్మపండ్లు ప్రధాన యాజకుని నిలువుటంగీ అంచున తగిలించాలి అని చాలా మంది వ్యాఖ్యానకర్తలు చెప్తారు, కానీ గంటల వలె ముక్కోణ ప్రాతినిధ్యాలు అంచులను తగిలించి యున్నవని కొంత మంది నమ్మకం. అహరోను లోపల (యెహోవా సన్నిధిలో)

ఉన్నప్పుడు గంటల **ధ్వని** ప్రత్యక్ష గుడారము వెలుపలకు **వినబడుతుంది**; వాస్తవానికి, **అహరోను చావకయుండునట్లు** దాని ధ్వని వినబడుతుంది!

ప్రధాన యాజకుని బ్రతుకుతో లేదా చావుతో గంటకు ఏమి సంబంధం అనేది చెప్పడం కష్టం. ఆయనను వారు చూడకపోయినను, గంటల ధ్వని వినుట ద్వారా ఆయన కార్యాలను అనుసరించుటకు ఈ గంటలు ఉపయోగపడేవి. ప్రజల పాపముల నిమిత్తమై అర్పించిన అర్పణ దేవుడు అంగీకరించాడనుటకు మరియు వారికి క్షమాపణ కలిగిందన్న రుజువుకు ఆ ధ్వని ఒక సూచన. దీనికి పరిణామంగా, "యాజకుడు ప్రత్యక్ష గుడారమును విడిచిపెట్టునప్పుడు ఆ గంటల ధ్వని ప్రాయశ్చిత్తము ముగిసిందన్న విషయమును గూర్చి గొప్ప ఆనందమును చేయుటకు (వారికి) పిలుపునిస్తుంది."[16] గంటల ధ్వని వినబడకపోతే, ప్రధాన యాజకుడు ఏదో తప్పు చేసాడని ప్రజలు భావించేవారు, లేదా వేరే కారణము నిమిత్తము వారి పట్ల చేసిన విజ్ఞాపనను దేవుడు అంగీకరించలేదు, మరియు ప్రజల పాపములను విడిచిపెట్టి ప్రధాన యాజకుడు చనిపోయాడని ప్రజలు భావించేవారు. మరొక అవకాశం ఏంటంటే, "చావును గూర్చిన హెచ్చరిక గంటలు మాత్రమే కాదు గాని యాజకత్వము కఠినమైన వాటిని కోరుతుందని సూచిస్తుంది."[17]

## బంగారు రేకు, పాగా, మరియు దట్టి (28:36-39)

**[36]మరియు నీవు మేలిమి బంగారు రేకు చేసి ముద్ర చెక్కునట్లు దానిమీద యెహోవా పరిశుద్ధుడు అను మాట చెక్కవలెను. [37]అది పాగా మీద ఉండునట్లునీలి సూత్రముతో దాని కట్టవలెను. అది పాగా ముందటి వైపున ఉండవలెను. [38]తమ పరిశుద్ధమైన అర్పణలన్నిటిలో ఇశ్రాయేలీయులు ప్రతిష్ఠించు పరిశుద్ధమైనవాటికి తగులు దోషములను అహరోను భరించునట్లు అది అహరోను నొసట నుండవలెను; వారు యెహోవా సన్నిధిని అంగీకరింపబడునట్లు అది నిత్యమును అతని నొసట ఉండవలెను. [39]మరియు సన్న నారతో చొక్కాయిని బుట్టా పనిగా చేయవలెను. సన్న నారతో పాగాను నేయవలెను. దట్టిని బుట్టా పనిగా చేయవలెను.**

**వచనము 36.** అహరోను దుస్తుల పెట్టె పూర్తవడానికి నాలుగు వస్తువులు (వివిధ రకాలైన వస్త్రాలు) అవసరం - **మేలిమి బంగారు రేకు**, దానిపై ఉంచుటకు పాగా (28:37, 38), "చొక్కాయి" మరియు "దట్టీ" (28:39). "రేకు"గా అనువదించబడిన (צִיץ, *tsits*) అను పదమునకు అర్థము "పుష్పము."[18] NRSV ఈ పదమును "గులాబీ"గా (రిబ్బన్ తో గులాబీలా కుట్టిన గుడ్డ) అనువదిస్తుంది, REB "పతకము" అని అనువదిస్తుంది మరియు NJB "పుష్పము" అని అనువదిస్తుంది. బహుశా, పువ్వు రూపంలో ఉండి **యెహోవాకు ప్రతిష్ఠితము** అని దానిపై చెక్కబడిన బంగారు రేకు. దేవుని సేవకొరకు ప్రధాన యాజకుడు మరియు అతడు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలు వేరుచేయబడ్డారు.

**వచనము 37.** రేకు ప్రధాన యాజకుని యొక్క పాగాకు జతచేయబడి ఉండాలి, ఇది 39:30లో "పరిశుద్ధ కిరీటంగా" లేదా "sacred diadem" అని గుర్తించబడింది.

**వచనము 38.** శాసనంతో పాటుగా బంగారు రేకును ధరించుట అహరోనును ప్రధాన

యాజకునిగా గుర్తిస్తుంది. ఆ విధంగా, ప్రజల కొరకు విజ్ఞాపన చేయు వ్యక్తిగా అతనికి బాధ్యత ఉంది మరియు దేవుని పరిశుద్ధ ప్రజల పాపములతో సహా **పరిశుద్ధమైనవాటికి తగులు దోషములను** తీసివేయు బాధ్యత ఆయనకు ఉంది. మునుపు వచనము 35లో చెప్పబడిన విధంగా, రాజ్యము యొక్క ప్రాయశ్చిత్తం కొరకు అహరోను సరైన పద్ధతిలో వస్త్రములను ధరించాలి.

**వచనము 39. చొక్కాయి** అనేది ఒక బిగుపైన వస్త్రము నిలువుటంగీ కంటే బారుగా ఉంటుంది మరియు అది లోపల ధరించబడుతుంది. "నారలుగుల పైన ధరించే ఒక విధమైన పొడవాటి తెల్ల సన్న నార వస్త్రము (చొక్కాయి) (వ. 42), . . . అది చీలమండల వరకు ఉన్న బిగుపైన వస్త్రము" అని Kaiser దానిని వివరించాడు.[19] ఈ నార వస్త్రము పాదముల వరకు ఉంటుంది, శరీరముకు అంటుకొని ఉంటుంది, మరియు భుజాలకు కట్టబడిన చేతులను కలిగి ఉంటుంది అని Josephus చెప్పాడు. ఇది "మోచేతులకు కొంచెం పైన రొమ్ముకు వదులుగా అల్లబడిన . . . ఒక నడికట్టుతో కట్టబడియుంటుంది, తద్వారా అది ఒక పాము చర్మం అని నీవు అనుకుంటావు."[20] ప్రధాన యాజకుని అంగీ మిగతా యాజకులకు భిన్నంగా ఉంటుంది. నిలువుటంగీలన్నీ అదే **సన్ననారతో** తయారుచేయబడినప్పటికీ, ప్రధాన యాజకుని అంగీ మాత్రం **గీసిన పనిగా** (గళ్ల అంగీ) ఉండగా తక్కినవారివి మాత్రం సాదాగా ఉన్నాయి.

**దట్టీ** అనగా నడుము చుట్టూ ధరించే ఒక ఆభరణమును వలె ఉంటుంది. ఇది ఏ పదార్థముతో చేయబడాలో చెప్పబడలేదు. బహుశా, గుడారపు తెరను తయారుచేయడానికి ఉపయోగించినవే ప్రధాన యాజకుని దట్టిని చేయుటకు ఉపయోగించియుండవచ్చు.

ప్రధాన యాజకుని వస్త్రాలకు మరియు యాజకుల వస్త్రాలకు మధ్య వ్యత్యాసం ఏంటంటే ప్రధాన యాజకుని వస్త్రాలను గూర్చి ఎక్కువగా వివరించబడింది: ప్రధాన యాజకుని **విచిత్రమైన చొక్కాయి** (28:4), అదనంగా, **బుట్టా పనియైన** దట్టీ మరియు "కుళ్లాయికి" బదులుగా **పాగా** ఉంది (28:40). ప్రధాన యాజకునికి యాజకులందరూ నిత్యకృత్యంగా ధరించే వస్త్రాలు ఉన్నాయి, మరియు ఆయన నిలువుటంగీని, ఏఫోదును, పతకమును, మరియు పాగాపై బంగారము రేకును ధరించేవాడు.

## చొక్కాయి, దట్టి, పాగా, మరియు నారలాగులు (28:40-43)

**40అహరోను కుమారులకు నీవు చొక్కాయిలను కుట్టవలెను; వారికి దట్టీలను చేయవలెను; వారికి అలంకారమును ఘనతయు కలుగునట్లు కుళ్లాయిలను వారికి చేయవలెను. 41నీవు నీ సహోదరుడైన అహరోనుకును అతని కుమారులకును వాటిని తొడిగింపవలెను; వారు నాకు యాజకులగునట్లువారికి అభిషేకముచేసి వారిని ప్రతిష్ఠించి వారిని పరిశుద్ధపరచవలెను. 42మరియు వారి మానమును కప్పుకొనుటకు నీవు వారికి నారలాగులను కుట్టవలెను. 43వారు ప్రత్యక్షపు గుడారములోనికి ప్రవేశించునప్పుడైనను, పరిశుద్ధస్థలములో సేవచేయుటకు బలిపీఠమును సమీపించునప్పుడైనను, వారు దోషులై చావక యుండునట్లు అది అహరోనుమీదను**

**అతని కుమారులమీదను ఉండవలెను. ఇది అతనికిని అతని తరువాత అతని సంతతికిని నిత్యమైన కట్టడ.**

**వచనములు 40-43.** ఇతర యాజకులు ప్రత్యక్ష గుడారములో సేవచేయు సమయంలో ధరించు వస్త్రములను అనగా - **చొక్కాయి, దట్టీ, కుళ్లాయిలు మరియు నారలాగులను** గూర్చి చెప్పుచు యాజకుల వస్త్రాలు చేయుటకు చెప్పబడిన సూచనలు ముగుస్తాయి.

ఇతర యాజకులు మరియు వారి వస్త్రాలకు సంబంధించి నాలుగు వాస్తవాలు చెప్పబడ్డాయి. (1) ప్రధాన యాజకుని వస్త్రముల వలె (28:2), యాజకుల వస్త్రాలు బంగారం, రత్నాలు లేదా ప్రకాశవంతమైన రంగులు లేకున్నను కూడా అవి **అలంకారము** కొరకు మరియు **ఘనత** కొరకు చేయబడాలి (28:40). (2) ఈ వస్త్రాలు యాజకులను ధరింపజేయుటవలన ఇవి వారి ప్రతిష్ఠితముతో ముడిపడి ఉంటుంది (28:41; 40:13, 14 చూడండి). (3) యాజకులు బలిపీఠం యొద్ద సేవచేస్తున్నప్పుడు వారి మానమును కప్పు "నారలాగులు" అవసరం తద్వారా **దోషులై చావకుండా** ఉంటారు (28:42, 43). ప్రధాన యాజకునివలె యాజకులు కూడా ప్రమాదకరమైన పనిలో పాల్గొన్నారు. దేవుని మందిరములో దేవుడు కోరుకున్నది చేయకపోతే అది చావుకు దారితీసే నేరం. (4) నారలాగులను ధరించుటకు సంబంధించిన **కట్టడ** నిత్యమైనదిగా ఉండాలి. ధర్మశాస్త్రం ఉన్నంత కాలం యాజకత్వమును సంబంధించిన ప్రతి నియయము ఆచరించబడాలి.

## అన్వయము

### యాజకత్వము యొక్క ఉద్దేశాలు (అధ్యా. 28)

పాఠకుడు బైబిల్లో నిర్లక్ష్యం చేసే అధ్యాయాలలో నిర్గమకాండము 28 ఒకటి. యాజకుల వస్త్రములు ఎలా చేయాలో ఇది చెప్తుంది. "యాజకులు ధరించే వస్త్రాలు యేవో తెలుసుకునేంత అవసర ఏంటి మనకు?" అని మనం అడగవచ్చు. నేడు యాజకుల వస్త్రములను చేయుటకు నిర్గమకాండము 28 మనకు అవసరం లేదు, యాజకుడు ధరించిన వస్తువులు యాజకత్వం యొక్క ఉద్దేశం ఏంటో మనకు బోధిస్తుంది. యాజకుల పాత్ర ఏంటో తెలుసుకోవడం వలన యేసుక్రీస్తు యొక్క ప్రధాన యాజకుని పాత్ర మరియు ప్రతి క్రైస్తవుని యొక్క యాజకుని పాత్ర అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుంది. యాజకుని పాత్ర ఏమిటి?

*యాజకుడు దేవుని వద్ద ప్రతినిధిగా (మానవుని ప్రతినిధిగా) ఉన్నాడు.* మానవునికి మరియు దేవునికి మధ్య యాజకుడు మధ్యవర్తిగా ఉన్నాడు. యాజకుడు ప్రజల అర్పణలను తీసికొని మరియు వాటిని దేవునికి అర్పించేవాడు, ప్రత్యక్ష గుడారముయొక్క ఆరాధనను నడిపించేవాడు, మరియు ప్రాయశ్చిత్తమైన ఆచారాలను జరిగించేవాడు.

ప్రధాన యాజకుడు ధరించిన వస్త్రాలలో యాజకత్వపు పనిలో ఈ అంశం ప్రత్యేకంగా

చూపించబడింది. ప్రధాన యాజకుని వస్త్రధారణలో ప్రధానమైనది ఏంటంటే ఏఫోదు - నేర్పుగా నేసిన, రంరంగుల (విచిత్రమైన) చొక్కాయి లేదా పొడవాటి వస్త్రంపై వేసుకొనే ఉప వస్త్రం (apron) మాదిరి. ఏఫోదు యొక్క అతి ముఖ్యమైన లక్షణం ఏంటంటే పన్నెండు విలువైన రాళ్లతో ఒకొక్క రాయిపై "ఇశ్రాయేలు కుమారుల పేర్లు" చెక్కబడిన రొమ్ము మీద ఉన్న పతాకము. ఏఫోదుకు రెండు భుజఖండములు ఉన్నవి, వాటిపై రెండు రత్నములు ఉన్నవి. ఇశ్రాయేలు కుమారుల యొక్క ఆరేసి పేర్లు ఒకొక్క రత్నముపై చెక్కబడినాయి. ప్రజల ప్రాయశ్చిత్తం కొరకు ప్రధాన యాజకుడు అతి పరిశుద్ధస్థలంలోకి వెళ్లినప్పుడు ప్రతీకాత్మకంగా అతనితో కూడా ప్రజలను తీసుకువెళ్లేవాడు. అతడు దేవుని యెదుట ప్రజల ప్రతినిధిగా తన పాత్రను గూర్చి స్థిరమైన జ్ఞాపకమును ధరించాడు.

నేడు, యేసు ప్రధాన యాజకుడు (హెబ్రీ. 8:1). దేవుని యెదుట మన ప్రతినిధిగా ఉన్నాడు (1 తిమోతి 2:5; 1 యోహాను 2:1). మన ప్రధాన యాజకునిగా, ఇశ్రాయేలీయుల ప్రధాన యాజకుడు సంవత్సరానికి ఒకసారి అతి పరిశుద్ధమైన స్థలములోకి ప్రవేశించునట్లు కాక ఒకేసారి మనందరికొరకు అతి పరిశుద్ధమైన స్థలములోకి ప్రవేశించాడు. జంతువుల రక్తమునకు బదులుగా, మన పాపముల పరిహారార్థం కొరకు క్రీస్తు తన సొంత రక్తమును తీసుకువెళ్లెను (హెబ్రీ. 9:25, 26). జంతువుల రక్తము మన పాపములను తుడిచివేయలేదు (హెబ్రీ. 10:4), కానీ క్రీస్తు తనను అర్పించుట ద్వారా కొట్టివేయబడ్డాయి. మన ప్రధాన యాజకునిగా ఆయన పని సిలువ యొద్ద ముగియబడలేదు. ఆయన నిత్యము మన కొరకు విజ్ఞాపన చేస్తున్నాడు (హెబ్రీ. 7:25). దయగల మరియు విశ్వాసముగల మన ప్రధాన యాజకునిగా, మన బలహీనతలయందు సహానుభవము గలవాడు (హెబ్రీ. 4:14-16). యేసు, ప్రస్తుతం దేవుని కుడిపార్శ్వమందు మన కొరకు తండ్రికి విజ్ఞాపన చేయగలడు ఎందుకంటే ఆయన ఒక మానవునిగా జీవించాడు కాబట్టి.

అదనంగా, క్రైస్తవులుగా ఉన్నవారందరూ యాజకులు (1 పేతురు 2:9, 10). సంఘంలో "సాధారణ" క్రైస్తవులకు వేరుగా యాజక సమూహం లేదు; మతాధికారులకు మరియు మతాధికారులు కానివారికి వ్యత్యాసం లేదు. క్రైస్తవులందరూ యాజకులే. "అందరు" అంటే స్త్రీలు మరియు పురుషులు, యౌవనస్తులు మరియు వృద్ధులు, ప్రసంగికులు, పెద్దలు, మరియు అన్ని రాజ్యాల మరియు జాతుల యొక్క "సాధారణ" సభ్యులతో కలిపి పరిచారకులు కూడా ఉన్నారు. ఇశ్రాయేలులో, యాజకుడుగా ఉండాలంటే ఒక ప్రత్యేకమైన కుటుంబంలో జన్మించాలి. దేవుని కుటుంబంలోకి తిరిగి జన్మిస్తే మనం యాజకులంగా మారుతున్నాము. యాజకుడయ్యే అధికారం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది.

యాజకులంగా, క్రైస్తవులకు దేవునిని చేరుకునే అవకాశం ఉంది. మనం ప్రార్థించవచ్చు. మన జీవితాలు దేవునికి పరిశుద్ధమైన అర్పణగా చేసుకునే అవకాశం ఉంది (రోమా. 12:1). క్రీస్తు రక్తము ద్వారా మనము కడుగబడ్డాము, కానీ "వెలుగులో నడచుట ద్వారానే" (1 యోహాను 1:7) అనగా మన పాపములకు ప్రాయశ్చిత్తం పొంది ఒప్పుకొనుట (అపొ. 8:22; 1 యోహాను 1:9) ద్వారానే ఆయన రక్తమును మనం

ఉపయోగించుకోగలము. సిలువలో క్రీస్తు కార్చిన రక్తము ఆధారముగా, మరే విధమైన మానవుడిని సంప్రదించక ప్రాయశ్చిత్తమును పొందుకోగలము.

అంటే క్రీస్తు సంఘంలో నున్న యాజకులకు విజ్ఞాపన చేసే పాత్ర లేదని అర్థమా? ప్రతి యాజకుడు (క్రైస్తవుడు) తనకు తానుగా నేరుగా దేవునిని సమీపించే అధికారం ఉన్ననూ, ఇతరులకు బదులుగా దేవునిని సమీపించే అధికారం కూడా ప్రతియొక్కరికీ ఉంది. "ఒకని కొరకు ఒకడు ప్రార్థన చేయుడి" అని చెప్పబడింది (యాకోబు 5:16). విజ్ఞాపన ప్రార్థనలో గొప్ప శక్తి ఉంది!

*యాజకుడు దేవునిని మానవునికి తెలియపరుస్తాడు.* యాజకుల వస్త్రములు కూడా దేవునితో యాజకునికున్న సన్నిహిత సంబంధమును గూర్చి తెలియజేస్తాయి. ప్రతి యాజకుడు దేవుని యాజకుడని వాక్యభాగం ఒత్తి చెప్తుంది (28:3, 4, 41). ప్రధాన యాజకుడు తన పాగాపై "యెహోవా పరిశుద్ధుడు" అని చెక్కబడిన బంగారు రేకును ధరించేవాడు (28:36). "అలంకారమును" మరియు "ఘనతయు" కలుగునట్లు ప్రధాన యాజకుని వస్త్రములు చేయబడేవి (28:2, 40) అవి యెహోవా అలంకారమును ఘనతను సూచిస్తాయి. పతకము దేవుడు తన చిత్తమును ఇశ్రాయేలీయులకు తెలియజేయు "ఊరీము మరియు తుమ్మీము"ను (28:30) కలిగియుంది.

ఇశ్రాయేలీయులు, దేవుని యాజక రూపమైన రాజ్యముగా (19:6), ఇతర రాజ్యాలకు దేవుని ప్రతినిధిగా ఉంటారు. ఇశ్రాయేలు ద్వారా, దేవుడు ఆయన నామమును ఇతర రాజ్యాలలో తెలియజేసి మరియు ఆయన మహిమను కనుపరచాలనుకొన్నాడు. ఇశ్రాయేలీయులు "అన్యజనులకు వెలుగైయుండాలి" (యెష. 49:6).

మన ప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు - శరీరధారియైన దేవుడు - దేవునిని మానవునికి కనుపరచుటకు - భూలోకానికి వచ్చాడు. ఆయనను ఎరిగితే తండ్రిని యెరిగినట్లె (యోహాను 14:6-9). ఆయన క్రొత్త నిబంధన ద్వారా దేవుని చిత్తమును మనకు తెలియజేసాడు.

దేవుని యాజక రూపమైన ప్రజలగా, క్రైస్తవులకు, దేవునిని మానవులకు తెలియపరచే బాధ్యత ఉంది. మన గొప్ప ప్రధాన యాజకుడు రక్షణను (మరియు యాజకత్వమును) అందిరికి అందుబాటులో ఉంచాడన్న (1 పేతురు 2:9, 10 చూడండి) సువార్తను ప్రకటించుచూ "మన వెలుగును ప్రకాశింపజేయుట" ద్వారా యాజకత్వపు బాధ్యతను మనం నిర్వర్తిస్తాము.

*ముగింపు.* యాజకునిగా ఉండడం అంటే ఏంటి? యాజకులముగా, దేవునిని చేరుకునే అవకాశం మరియు పరిశుద్ధ స్థలములో ప్రవేశించే హక్కు మనకు ఉంది. మనకు బాధ్యతలు కూడా ఉన్నాయి: ఇతరుల కొరకు విజ్ఞాపన చేయుట, ఆరాధించుట, మరియు మన చేతలు మరియు మాటల ద్వారా ఆయన చిత్తమును లోకముకు తెలియజేయుచు భూమిపై దేవుని ప్రతినిధులుగా ఉండుట.

## నేటి "యాజక వస్త్రాలు" (అధ్యా. 28)

ఆయన యాజకులు పాత నిబంధన గ్రంథంలో ఏమి ధరించారోనన్న విషయం

దేవుడు శ్రద్ధ కలిగియున్నాడు. నేడు ఆయన యాజకులు (క్రైస్తవులు) ధరించువాటిపై కూడా దేవుడు శ్రద్ధ కలిగియున్నాడు. మనం ఏమి ధరించాలి? ప్రతి క్రైస్తవుడు ఈ వస్త్రమును ధరించాలి అని దేవుడు ఒక ప్రత్యేకమైన వస్త్రమును గూర్చి చెప్పలేదు, కానీ మనం ఆత్మీయ వస్త్రాలను ఎలా ధరించాలో ప్రత్యేకించి చెప్పాడు. మనము "క్రీస్తును ధరించుకొన్నాము" (గలతీ. 3:26, 27) మరియు ఆ విధంగానే జీవించాలి (కొలస్సి. 3:1-17).

## అహరోను కుమారులు పాపం చేసారు (28:1; లేవీయ. 10:1, 2)

పాత నిబంధనలో అనేకమంది గొప్ప దైవజనులవలె, దేవునికి అవిధేయులైన కుమారులను అహరోను కలిగియున్నాడు; వారి పాపము వలన నలుగురు కుమారులలో ఇద్దరు కుమారులు చనిపోయారు (28:1; లేవీయ. 10:1, 2). మంచి వ్యక్తిగా ఉండడం మరియు దైవజనునిగా ఉండడం నీ పిల్లలు దేవునికి విధేయులుగా ఉంటారనడంలో నమ్మకం లేదు. అయితే, దేవుడు అహరోను కుమారులు చేసిన పాపమును బట్టి అహరోనును నిందించలేదు.

## పన్నెండు గోత్రాలు - ఒకే ప్రజ (28:9-11, 21)

పరిశుద్ధ స్థలంలో పన్నెండు రొట్టెలవలె (25:30; లేవీయ. 24:5-9), పతకముపై పెన్నెండు రాళ్లు మరియు రెండు రత్నములపై పన్నెండు పేర్లు ఇశ్రాయేలీయులను సూచిస్తాయి (28:9-11, 21). ఆ పన్నెండుగురు ఒకేచోట ఉంచబడ్డారు అను సత్యము ద్వారా వారి ఐక్యతను గూర్చి ఇశ్రాయేలీయులకు దేవుడు తెలియపరచాలనుకుంటున్నాడు. వారు పన్నెండు గోత్రాలు, కానీ ఒక జనాంగమే. దేవుని ప్రజల యొక్క ఐక్యతను నేటి సంఘం జ్ఞాపకం ఉంచుకొనవలసిన అవసరం ఉంది. క్రీస్తులో మనందరం ఒకటే - ఒక జనాంగం (1 కొరింథీ. 12:12; ఎఫెసీ. 4:4).

## క్రైస్తవులు - "దేవునికి ప్రరిశుద్ధమైన వారు" (28:36)

ప్రధాన యాజకుడు "యెహోవా పరిశుద్ధుడు" అను మాట కలిగియున్న రేకును ఆయన పాగాపై ధరించేవాడు (28:36). దేవుడు పరిశుద్ధుడైనట్లు క్రైస్తవుల ప్రధాన యజకుడైన, క్రీస్తు కూడా పరిశుద్ధుడు. క్రైస్తవులుగా ఉన్నవారు కూడా "దేవునికి పరిశుద్ధులే." వాస్తవానికి, సంఘం "పరిశుద్ధ జనము" (1 పేతురు 2:9, 10). పరిశుద్ధంగా ఉండడం అంటే ఏమిటి? (1) పరిశుద్ధత అంటే క్రైస్తవులమైన మనం కలిగియున్న స్థితి. మనం "పరిశుద్ధులం" గనుక మనం దేవుని పనికొరకు వేరుచేయబడాలి లేదా కడగబడాలి (1 కొరింథీ. 6:11). "కడుగబడి" లేదా "పరిశుద్ధపరచబడిన" తరువాత "పరిశుద్ధులుగా" లేదా "పవిత్రులుగా" అవుతాము. క్రైస్తవులందరూ పరిశుద్ధులు. నీవు చనిపోయి తరువాత ఒక మహాసభ ద్వారా పరిశుద్ధుడుగా తీర్చబడవలసిన అవసరం లేదు. క్రైస్తవుడగుట వలన, నీవు పరిశుద్ధుడవై, వేరుపరచబడతావు. "పరిశుద్ధత" అనేది ప్రజలు రక్షించబడినప్పుడు

వారు పొందుకున్న స్థితి. (2) క్రైస్తవుడు తరచు చేరుకోవడానికి ప్రయత్నించే గమ్యమే పరిశుద్ధత (హెబ్రీ. 12:14). ఈ విధంగా ఉపయోగించబడినప్పుడు, "పరిశుద్ధత" అంటే ఏమిటి? దేవుని లక్షణాలను పొందుకోవాలనే తాపత్రయం (1 కొరింథీ. 11:1; ఎఫెసీ. 5:1; 1 పేతురు 1:15, 16; 2 పేతురు 1:4). దేవుని వలె ఉండడమే మన జీవిత బాధ్యత మరియు ధన్యత. మనం కడుగబడ్డాము, లేదా పరిశుద్ధపరచబడ్డాము; కానీ మరింత పరిశుద్ధంగా ఉండాలని మనం తరచు తాపత్రయపడతాము.

---

సూచనలు

[1]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 199. [2]Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 466; Menahem Haran, *Temples and Temple Service in Ancient Israel* (Winona Lake, Ind.: Eisenbrauns, 1985), 166; Cole, 199-200. [3]Henry W. Soltau, *The Tabernacle: The Priesthood and the Offerings* (Grand Rapids, Mich.: Kregel Publications, 1972), 202. [4]Ovid R. Sellers, "Weights and Measures," in *The Interpreter's Dictionary of the Bible*, ed. George Arthur Buttrick (Nashville: Abingdon Press, 1962), 4:837-38. [5]W. H. Gispen, *Exodus*, trans. Ed van der Maas, Bible Student's Commentary (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1982), 267-68. [6]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 387. [7]Ibid., 384-85. [8]Gispen, 266-67. [9]Cole, 200. [10]Ibid., 201.

[11]Kaiser, 467. [12]Gispen ప్రత్యామ్నాయ అభిప్రాయాన్ని ఉదాహరించాడు - ఊరీము మరియు తుమ్మీము అనేవి రొమ్ముమీదనున్న రాళ్లను సూచిస్తాయి - అతడు ఇష్టపడినట్లు చెప్పెను గాని ఆమోదించలేదు. (Gispen, 269-70.) ఇతర అవకాశాలు కూడా ఉన్నాయి. John J. Davis ఈ విషయంపై తొమ్మిది వేర్వేరు అభిప్రాయాలను చెప్పి మరియు "ఇవి ప్రధాన యాజకునికి ప్రాముఖ్యత కలిపించే ప్రత్యేక ప్రకటనను సూచిస్తుందని చెప్పి" ముగించాడు. (John J. Davis, *Moses and the Gods of Egypt: Studies in Exodus*, 2d ed. [Grand Rapids, Mich.: Baker Book House, 1986], 285-87.) [13]Davis, 287. [14]Cole, 201. [15]Megan Bishop Moore, "Pomegranate," in *Eerdmans Dictionary of the Bible*, ed. David Noel Freedman (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 2000), 1070. [16]Davis, 287. [17]Peter Enns, *Exodus*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 531. This idea was suggested by Haran, 218, and Nahum M. Sarna, *Exodus*, The JPS Torah Commentary (New York: Jewish Publication Society, 1991), 183. [18]Durham 382, 384. [19]Kaiser, 467. [20]Josephus *Antiquities* 3.7.2.